తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక వార్త
30 వార్త వార్షికోత్సవం 1996 2026

# కుప్పం ప్రజలకు అండగా ఉంటామని భరోసా

## సిఎం సతీమణి నారా భువనేశ్వరి నాలుగు రోజుల టూర్ సక్సెస్




.ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం సతీమణి నారా భువనేశ్వరి
కుప్పంలో చిరువ్యాపారులకు తోపుడు బళ్లు అందిస్తున్న దృశ్యం

కుప్పం, జూలై 30 ప్రభాతవార్త

ఓ పక్క సిఎం చంద్రబాబునాయుడు, మరో పక్క ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా తాను కుప్పం ప్రజలకు అండగా ఉంటామని సిఎం సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పంలో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం విచ్చేసిన నారా భువనేశ్వరి తన పర్యటనలో భాగంగా రామకుప్పం, గుడుపల్లె, కుప్పం గ్రామీణ, కుప్పం మున్సిపాలిటీల్లో పర్యటించారు. గ్రామాల్లో నారా భువనమ్మకు మహిళలు నీరాజనం పలికారు. మంగళహారతులు, పూర్ణకుంభాలతో ఘనస్వాగతం పలికారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి తన ప్రసంగాల్లో మహిళలకు స్ఫూర్తినిస్తూ మహిళలు తమ సొంత కాళ్లపై తాము నిలబడేలా ఎదగాలని సూచించారు. అందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని సుస్పష్టం చేశారు. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా, సిఎం చంద్రబాబును నాలుగుసార్లు ముఖ్యమంత్రిని చేసిన కుప్పం ప్రజలను తాము తమ కుటుంబం మరువదని నారా భువనమ్మ పేర్కొన్నారు. మరో పక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నముక అని కార్యకర్తల త్యాగాలను తమ కుటుంబం మరువదని కార్యకర్తలకు ధీమా కల్పించారు. మరో పక్క పార్టీ నాయకులు కూడా ప్రజలు తమ వెంట ఉండేలా పనితీరు కలిగి ఉండాలని నేతలకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంకు నారా భువనేశ్వరి ప్రజలకు హామీ ఇచ్చారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఇంటింటికి తెదేపా కార్యక్రమంలో భాగంగా పేదల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. ప్రజలనుంచి వినతులను స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన రెండేళ్లలోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తోందని ప్రజలకు కూడా తమకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వంతో చేయి కలపాలని పిలుపునిచ్చారు.

### కుప్పంలో ట్రస్ట్ సేవలు నిరంతరం

సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారు. కోవిడ్ సమయంలో కుప్పం ఏరియా ఆస్పత్రికి ఆక్సిజన్ ప్లాంట్ అందించడంతో పాటు ట్రస్ట్ తరపున మందులు, ప్రజలకు ఆహారం పంపిణీ చేశారు. అలాగే 2023లో కుప్పంలో ఎన్టీఆర్ సామాజిక ఆరోగ్య కేంద్రంను ప్రారంభించారు. ఇక్కడ ప్రజలకు ఉచిత వైద్య సేవలు నిత్యం అందుతున్నాయి.

# గురువుకు ప్రత్యేక పూజలు అభిషేకాలు



శ్రీకాళహస్తి, జూలై 30 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్షేత్రపాలకుడుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న గురుదక్షిణామూర్తికి గురువారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హోమాలు, అర్చనలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో కార్యక్రమాలను నిర్వహించారు. వేదపండితులు వేద మంత్రాలను ఉచ్చరిస్తుండగా శాస్త్రోక్తంగా గురువుకు ఆరాధించారు. ధూప దీప నైవేద్యాలు నిర్వహించారు. పట్టణానికి చెందిన భక్తులే కాకుండా తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారి అభిషేకానికి విశేషంగా పాలు, పెరుగును సమర్పించారు. కొందరు భక్తులు సేవగా పూజలు నిర్వహించుకున్నారు. వారికి పూజల అనంతరం

## డివిజన్ల విభజనకు ముందే

# మేయర్ పీఠం కోసం టిడిపిలో పోటీ!

### -మహిళలకు కేటాయించే అవకాశం -క్యూ కడుతున్న ఆశావహులు
### -యాదవ, రెడ్డి, బీసీ సమీకరణాలపై చర్చ



ప్రభాతవార్త-తిరుపతి:

రాష్ట్రంలో మరో రెండు, మూడు నెలల్లో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్న నేపథ్యంలో ఎంతో కీలకమైన ప్రాధాన్యత ఉన్న తిరుపతి మేయర్ పదవిపై అధికార తెలుగుదేశం పార్టీలో రాజకీయ చర్చలు జోరందుకున్నాయి. ఈసారి మేయర్ ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరిగే అవకాశం ఉందనే ప్రచారంతో పాటు, తిరుపతి మేయర్ స్థానం మహిళలకు రిజర్వ్ అయ్యే అవకాశాలు ఉన్నాయనే సంకేతాలు రావడంతో టికెట్ కోసం పలువురు సీనియర్ నాయకులు తమ కుటుంబ సభ్యులను రంగంలోకి దింపేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రస్తుతం తిరుపతి ఎమ్మెల్యేగా జనసేన పార్టీకి చెందిన బలిజ సామాజిక వర్గ నేత శ్రీనివాసులు ఉన్న నేపథ్యంలో, మేయర్ పదవిని టిడిపి తరఫున బిసి కిగానీ రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో సామాజిక సమీకరణాలే టికెట్ కేటాయింపులో కీలకంగా మారే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తొలుత మున్సిపాలిటీగా ఏర్పడిన తిరుపతి 2007లో మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్‌చెందింది. అప్పట్లోనే పలు కారణాల వల్ల కార్పొరేషన్ ఎన్నికలు ఆలస్యమై, చివరకు 2021లో నిర్వహించారు. వార్డుల నుండి డివిజన్లుగా మార్పు చెందింది. మొత్తం 50 డివిజన్లలో వైసిపి 48 స్థానాలు గెలుచుకోగా, టిడిపి ఒక స్థానానికే పరిమితమైంది. మరో డివిజన్‌లో ఎన్నిక నిలిచిపోయింది. ఆ తరువాత వైసిపికి చెందిన డాక్టర్ ఆర్. శిరీషా యాదవ్ మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆమె ఐదేళ్ళు విజయవంతంగా పాలన సాగించారు. ఈసారి టిడిపి రాష్ట్ర కార్యదర్శి అన్నా అనితా యాదవ్‌కు మేయర్ టికెట్ ఇప్పించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషి చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో వైసిపీ కార్పొరేటర్‌గా గెలిచిన ఆమె, ఏడాది క్రితం టిడిపిలో చేరారు. భూమన అభినయ్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన డిప్యూటీ మేయర్ పదవిని ఆశించినప్పటికీ, పార్టీ అధిష్ఠానం ఆర్‌సీ మునికృష్ణకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత ఆమెకు రాష్ట్ర కార్యదర్శి పదవి ఇప్పించిన మంత్రి, ఇప్పుడు మేయర్ టికెట్ కూడా ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తన రాజకీయ వారసురాలిగా మనవరాలు బి. వెంకట కీర్తిని బరిలోకి దింపాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ రాష్ట్ర కార్యదర్శి దంపూరు భాస్కర్ యాదవ్ తన భార్య డి. లావణ్యకు అవకాశం కల్పించాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. మాజీ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు వి.పుష్పావతి యాదవ్ కూడా టికెట్ రేసులో ఉన్నారు. అలాగే టిడిపి రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ తన భార్యను, నియోజకవర్గ ఇన్‌చార్జి జె.బి. శ్రీనివాస్ తన భార్యను, శాప్స్ చైర్మన్ రవి నాయుడు కూడా తన భార్యను పోటీకి దింపే యోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టిడిపి మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.బి. సుధాకర్ రెడ్డి కూడా ఆయన కోడలు నర్మదను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టే ఆలోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కుమారుడు డాక్టర్ ఎన్.బి. హర్షవర్ధన్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ కోసం ఆయన ప్రయత్నించిన విషయం తెలిసిందే. తిరుపతిలో బలిజ సామాజిక వర్గం తర్వాత రెడ్డి సామాజిక వర్గానికి గణనీయమైన రాజకీయ ప్రభావం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా భూమన అభినయ్ రెడ్డి పోటీ చేయగా, అంతకుముందు ఆయన తండ్రి భూమన కరుణాకర్ రెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఈ నేపథ్యంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మహిళకు టికెట్ ఇవ్వడం రాజకీయంగా ప్రయోజనకరమని ఒక వర్గం అభిప్రాయపడుతోంది. మరోవైపు, తిరుపతిలో యాదవ సామాజిక వర్గానికి బలమైన ఓటు బ్యాంకు ఉందని, ఈసారి మేయర్ అవకాశం కల్పించాలని యాదవనాయకులు పట్టుబట్టేఅవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఐరాల పోలీస్ స్టేషన్ ఎదుట వికలాంగుల నిరసన



ఐరాల పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దివ్యాంగులు

ఐరాల, జులై 30 ప్రభాతవార్త:

ఈ నెల 8వ తేదీ మండల పరిధిలోని కంపల్లిలో జరిగిన దివ్యాంగ యూనియన్ నాయకులపై దాడి ఘటనలో ఐరాల ఎస్ఐ జయశ్రీ తీరును నిరసిస్తూ అమ్మ వికలాంగుల హక్కుల పరిరక్షణ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పోలీస్ స్టేషన్ ఎదుట వికలాంగులు నిరసన చేపట్టారు. ఈ నెల 8వ తేదీన కంపల్లి గ్రామంలో జరిగిన ఘటనపై ఐరాల ఎస్ఐ జయశ్రీ నిందితులతో కుమ్మక్కై వికలాంగులకు రక్షణ కల్పించడంలో పక్షపాతం చూపించారని ఆరోపిస్తూ వారు నిరసన చేపట్టారు. దివ్యాంగ నాయకులపై దాడి చేసిన రాజేంద్రరెడ్డి వద్ద ఉద్దేశ పూర్వకంగా ఫిర్యాదు తీసుకుని దివ్యాంగ యూనియన్ నాయకులపై అక్రమ కేసులు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు దివ్యాంగ నాయకులపై అక్రమంగా కేసులు బనాయించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఇన్స్పెక్టర్ ఆందోళనకారులతో అక్రమ కేసులను ఎత్తివేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో ఏపి దివ్యాంగ సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు కొణతం చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీ, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అనంతపురం జిల్లా అధ్యక్షులు వసంతకుమార్, దివ్యాంగ హక్కుల పోరాట సమితి కో-ఆర్డినేటర్ హరినాథరెడ్డి, జెఏసి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు సుమతి, చిత్తూరు జిల్లా కార్యదర్శి లీలావతితో పాటు పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వరునికి
# ఘనంగా పుష్పయాగం



వడమాలపేట, జూలై 30 ప్రభాతవార్త:

అప్పలాయగుంటలోని శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం పుష్పయాగ మహోత్సవం శోభాయమానంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్యకైంకర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. 11 గంటలకు ఉభయదేవేరులతో పాటు స్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 3.30 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యుల ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రోత్సారణలు, మంగళ వాయిద్యాల నడుమ పుష్పయాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు సమర్పించిన పుష్పాలతో పాటు టీటీడీ అందజేసిన పుష్పాలు తులసి, చామంతి, గన్నేరు, మొగిలి, సంపంగి, రోజా, కలువలు వంటి 11 రకాల పుష్పాలు ఐదు రకాల పత్రాలతో పుష్పయాగం నిర్వహించారు. ఈ పుష్పయాగాన్ని భక్తులు తనివితీరా తిలకించి పులకించారు. అనంతరం పద్మావతి ఆండాళ్ సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామివారిని మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు నారికేళ, కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి వేణుగోపాల్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యా ప్రాంగణంలో మత నిర్మాణాలా ?

### ఎస్వీయూ పార్కింగ్ స్థలంలో యాగాశ్రమం
### విద్యా క్షేత్రంలో వివాదాస్పద నిర్మాణాలు ఆపాలి



తిరుపతి విద్య జూలై 30 ప్రభాత వార్త

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఓపెన్ ఆడిటోరియం పార్కింగ్ స్థలంలో యాగాశ్రమ నిర్మాణం చేపట్టడంపై విద్యార్థి సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. విద్యాసంస్థల ప్రాంగణాలను ఇతర అవసరాలకు వినియోగించకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొంటూ వర్సిటీ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. విశ్వవిద్యాలయంలో ఇప్పటికే ప్రార్థనా స్థలాలు ఉన్నప్పటికీ, తాజాగా ఓపెన్ ఆడిటోరియం పార్కింగ్ స్థలంలోని సుమారు 10 సెంట్ల భూమిని ధ్వజస్తంభం, యాగాశ్రమం పేరుతో వినియోగించేందుకు ప్రయత్నించడం సరికాదని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. అధికారిక అనుమతులు లేకుండా వర్సిటీ స్థలాలను మతపరమైన కార్యక్రమాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ స్థలాలను పరిరక్షించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాగాశ్రమ నిర్మాణ పనులు నిలిపివేయకపోతే విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం వర్సిటీ అధ్యక్షుడు మన్నం ప్రేమ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్, ఎన్ఎల్ఎస్ఏ జాతీయ అధ్యక్షుడు సుందర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఒక్క పీఎంఏవై ఇల్లు కూడా కోరని టీడీపీ ప్రభుత్వం

### - ఎంపీ మద్దిల గురుమూర్తి

వెంకటగిరి, జూలై 30, ప్రభాతవార్త

అమరావతి విషయంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పేదల వ్యతిరేక వైఖరి మరోసారి బహిర్గతమైంది ఎంపీ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్ రెడ్డి రాజ్యసభలో ప్రశ్నించారు. గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. అమరావతి రాజధాని ప్రాంతంలోని పేదల కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కనీసం ఒక్క ప్రతిపాదన పంపలేదని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పీఎంఏవై-అర్బన్ 2.0 కింద 61,084 ఇళ్లకు రూ.882.32 కోట్ల కేంద్ర సహాయం మంజూరైంది. అలాగే 2026 జూన్ 17న జరిగిన కేంద్ర ఆమోద, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో రాష్ట్రంలోని 107 పట్టణ స్థానిక సంస్థలకు మరో 12,370 ఇళ్లను రూ.185.55 కోట్ల కేంద్ర సహాయంతో ఆమోదించింది. అయితే ఈ ప్రతిపాదనల్లో అమరావతికి ఒక్క ఇల్లు కూడా లేకపోవడం గమనార్హం. ఒక్క ఇంటికైనా ఎందుకు ప్రతిపాదన పంపలేదని ఆయన డిమాండ్ చేశారు.

# సామాన్యులకు అందుబాటులో లేని బియ్యం ధరలు!

## 25కిలోల బస్తాకు రూ.600 పెంచిన మిల్లర్లు-నిద్రావస్థలో పర్యవేక్షణాధికారులు





శ్రీకాళహస్తి, జూలై 30 ప్రభాతవార్త

బియ్యం ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతుంది. ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వ శాఖలు నిద్రావస్థలో ఉండగా మిల్లర్లు తమ ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతున్నారు. ఒకే ఒక నెలలో 25కిలోల బస్తాకు రూ.600లు పెంచిన ఘనత మిల్లర్లు దక్కించుకున్నారు. ఎల్‌నినో ప్రభావమంటూ సాకులు చెబుతున్నారు. ఒక వేళ ఎల్‌నినో ప్రభావమైతే పంటల్లేక ధరలు వచ్చే ఏడాది పెరగాలి! ప్రస్తుతం మార్కెట్లో ఉన్నది గత ఏడాది పంట కదా? ధరలు ఎందుకు పెంచుతున్నారు. అనేది సామాన్యుని తొలుస్తుంది. తిరుపతి జిల్లాలోని తమిళనాడుకు సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాలు స్మగ్లింగ్‌కు కేంద్రంగా మారింది. రేషన్ బియ్యాన్ని నాలుగైదు పాలిష్‌లు చేసి ఇవే సన్న బియ్యం అంటూ వినియోగదారుల నెత్తిన వేస్తూ లాభాలు ఆర్జించుకుంటున్నారు. బ్రాండ్ల పేరుతో సామాన్యుని నడ్డివిరుస్తున్నారు. మరి ఇదే వరసలో వరిధాన్యం ధర పెరగాలి కదా? అని రైతులు వాపోతున్నారు.

### నెలరోజులుగా దడ పుట్టిస్తున్న బియ్యం ధరలు:

నెల రోజులుగా బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దాంతో సామాన్యుడు తల్లడిల్లుతున్నారు. గతంలో ఈ సీజన్‌లో బియ్యం ధరలు ఎంతో అనుకూలంగా ఉండేవి. కానీ ఎందుకో ఈ సీజన్‌లో బియ్యం ధరలు పెరుగుతున్నాయి. గత నెల డీజల్, పెట్రోల్ ధరలు పెంపుతో ప్రారంభమైన ధరల పెరుగుదల నేడు ఎల్‌నినో ప్రభావమంటూ జేబులు నింపుకుంటూ సామాన్యుని అర్థాకలితో అలమటింపజేస్తున్నారు. మరో వైపువంటనూనెల్లో విడి పామోలిన్ ఆయిల్ దొరకక పోగా ధరలు విపరీతంగా పెరుగుతుంది. తిరుపతిజిల్లాలో శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలు పంటల ధాన్యాగారంగా ఉన్నాయి. ఇక్కడ బుడ్డల బియ్యం పంటను విపరీతంగా పండిస్తున్నారు. పచ్చిబియ్యం, హాఫ్‌బాయిల్ బియ్యాలు సమీపంలోని సూళూరుపేట నుంచి వస్తాయి. అంతేకాక బ్రాండెడ్ బియ్యాలు వస్తున్నాయి. శ్రీకాళహస్తిలో సుమారు 50కి పైగా బియ్యం విక్రయ కేంద్రాలున్నాయి. ఇక్కడ రక రకాల బియ్యం దుకాణాలున్నాయి. గత నెల మొదటి వారంలో బియ్యం ధరలు హాఫ్‌బాయిల్ బియ్యం 26కిలోల బస్తా రూ.వెయ్యి నుంచి 1100లు ఉండేది. అయితే ఒకే నెలలో ప్రస్తుతం బస్తాపై రూ.500లు పెరిగి రూ.1600లకు చేరింది. పచ్చిబియ్యాల ధరలు కూడా పెరిగాయి. దాంతో హఫ్‌బాయిల్ బియ్యం కిలో రూ.70కి చేరింది. ఇక పచ్చిబియ్యం ధరలు ఒక బస్తా రూ.1700లకు చేరింది. ఒకకిలో రూ.75లకు పెరిగిందిబుడ్డల ధరలు పెరుగుతున్నాయి. ఇక వంటనూనెల ధరలు పెరుగుతున్నాయి. రిఫైండ్ నూనెల ధరలు పెరగటం లేదు. కానీ పామొలిన్‌ధరలు కిలో రూ.170లకు చేరింది. ఒకకిలో నూనెపై రూ.20లు పెరిగింది. చక్కెర ధర కిలో రూ.40 నుంచి నేడు రూ.55లకుచేరింది. పప్పుల ధరలు కూడా పెరుగుతున్నాయి. కందిపప్పుమేలు రకం కిలో రూ.150 దాటింది. ఉద్దిపప్పు కిలో 140కి చేరింది. పచ్చిశెనగపప్పు ధరలు రూ.వంద దాటాయి. ధరల పెరుగుదలతో సామాన్యుడు, మధ్యతరగతి ప్రజల బతుకులు ఇబ్బందులకు గురౌతున్నాయి. ఓ వైపు సంపాదన పెరగక పోగా ధరల దరువుతో దడపుడుతుంది. ఇక నిత్యావసర సరకులు ప్రభుత్వం రేషన్‌షాపుల్లో సరఫరా చేసేవి సక్రంగా నిరుపేదలకు అందటంట లేదు. దానిని పర్యవేక్షించే దిక్కులేదు. నెలకు ఇచ్చే అర్థకిలో చక్కెర కూడా సక్రమంగా అందించటం లేదు.


## చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, చిత్తూరు

(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)

ఆర్.బి.ఐ.లైసెన్సు నెం. RPCD(H).CO.OP/18/05.08.03/2011-12 Dt: 28-11-2011

(Fully Computerised CBS Bank)

డిపాజిట్లపై వడ్డీ రేట్లు

| కాలపరిమితి | వడ్డీ రేటు |
|---|---|
| సేవింగ్స్ ఖాతాలకు | 3.00% |
| 7 రోజుల నుండి 14 రోజులు వరకు | 4.75% |
| 15 రోజుల నుండి 45 రోజులు వరకు | 5.00% |
| 46 రోజుల నుండి 90 రోజులు వరకు | 5.25% |
| 91 రోజుల నుండి 179 రోజులు వరకు | 5.75% |
| 180 రోజుల నుండి 1 సం॥ లోపు | 6.50% |
| 1 సం॥ నుండి 2 సం॥ వరకు | 7.25% |
| 2 సం॥ నుండి 5 సం॥ లోపు | 6.50% |
| 5 సంవత్సరముల పైబడిన | 6.25% |

★ ప్రతి డిపాజిట్ ఖాతాకు డిపాజిట్ ఇన్సూరెన్సు గ్యారంటీ కలదు.
★ 60సం॥ పైబడిన పౌరులకు సీనియర్ సిటిజెన్స్ పథకం క్రింద ఒక సం॥ కాలపరిమితి మరియు అంతకు మించి పొదుపు చేసే డిపాజిట్లపై 0.50 శాతం అధిక వడ్డీ లభించును.
★ అన్ని రకముల డిపాజిట్లకు నామినేషన్ సౌకర్యము కలదు
★ అతి స్వల్ప అద్దెతో సేఫ్ డిపాజిట్ లాకరు సౌకర్యం ప్రధాన కార్యాలయము మరియు అన్ని శాఖల యందు కల్పించబడినది.
★ 69ఎటిఎంలు మరియు 2 మొబైల్ ఎటిఎం వ్యాన్లుల ద్వారా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో డిజిటల్ సౌకర్యము కల్పించబడినది.

PMJJBY మరియు PMSBY
★ Pradhana Mantri Jeevana Jyothi Bheema Yojana Insurance సౌకర్యం కలదు.
★ సంవత్సరానిక రూ.436, మాత్రమే నిర్దిష్ట వయస్సు 18 సం॥ నుండి 50 సం॥లోపు వారికి మాత్రమే
★ Pradhana Mantri Suraksha Bheema Yojana Insurance సౌకర్యం కలదు.
★ సంవత్సరానికి రూ.20, మాత్రమే, నిర్దిష్ట వయస్సు 18 సం॥ నుండి 70 సం॥లోపు వారికి మాత్రమే

రైతులకు అన్ని పంటలపై బీమా సదుపాయం కలదు
రూపే కార్డులు (Rupay KCC Card)
డిసిసి బ్యాంకు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకరా సంఘము నందు అప్పు తీసుకొన్న రైతులందరికీ రూపే కెసిసి కార్డుల ద్వారా మరింత మెరుగైన సేవలు అందజేయబడును.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో పొదుపు చేయండి అత్యధిక వడ్డీని పొందండి.
మరిన్ని వివరములకు మీ సమీప బ్రాంచి మేనేజరును సంప్రదించండి

ఆంధ్రప్రదేశ్‌లో మొదటి DCCB గా చిత్తూరు DCCB UPI సేవలను ప్రారంభించింది

Accept Payments via UPI | RTGS/ NEFT/ IMPS/UPI సదుపాయం కలదు | Mobile Banking సదుపాయం కలదు

సహకార బ్యాంకు అందిస్తున్న ఋణ పథకాలు
☛ జిల్లాలోని మేజర్ పంచాయతీలు మరియు మున్సిపాలిటీలలో గల అన్ని బ్రాంచీల నందు HOUSE MORTGAGE లోన్స్ ఇవ్వబడును.
☛ జిల్లాలోని మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్లలో గల బ్రాంచీల నందు HOUSE CONSTRUCTION లోన్స్ ఇవ్వబడును.
☛ జిల్లాలోని మున్సిపాలిటీలలో పరిధిలోగల బ్రాంచీల యందు SITE MORTGAGE లోన్స్ బట్వాడా చేయబడును.
☛ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో RURAL HOUSE MORTGEGE లోన్స్ ఇవ్వబడును.
☛ జిల్లాలోని అన్ని బ్రాంచీల యందు వ్యాపార అవసరములకు TRADERS లోన్స్ సౌకర్యము కల్పించబడును
☛ EDUCATION లోన్స్ ఇవ్వబడును
☛ దీర్ఘకాలిక ఋణములు బ్రాంచీల ద్వారా మరియు PACSల ద్వారా బట్వాడా చేయబడును.
☛ PM Surya Ghar ఋణములు సంఘముల ద్వారా ఇవ్వబడును

SHG LOANS
☛ స్వయం సహాయక గ్రూపులకు సీనియారిటీ ప్రాతిపదికన అర్హత మేరకు రూ.2.00లక్షల నుండి రూ.20.00 లక్షలు వరకు విరివిగా ఋణములు మంజూరు చేయబడును.
☛ ఎటువంటి ప్రాసెసింగ్ ఇన్స్పెక్షన్,డాక్యుమెంటేషన్ చార్జెస్ లేవు

GOLD LOANS
☛ మా బ్యాంకు బ్రాంచీల యందు బంగారు ఆభరణములపై రూ.40 లక్షల వరకు ఋణము పొందు సౌలభ్యము కలదు.

శ్రీ అమాస రాజశేఖర్‌రెడ్డి, అధ్యక్షులు | డాక్టర్ సి.శంకరబాబు, ముఖ్య కార్యనిర్వహణాధికారి

31CTR 2:31CTR 2.qxd 7/30/2026 11:25 PM Page 1



## అదుపు తప్పి చెట్టును ఢీకొన్న కారు - ఒకరు మృతి

గంగాధర నెల్లూరు, జూలై 30 ప్రభాతవార్త:
మండలంలోని చిత్తూరు పుత్తూరు రోడ్డు నెల్లేపల్లి వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభాకర్‌రెడ్డి (59) అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ప్రయాణికులు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. పోలీసులు వివరాల మేరకు వెదురుకుప్పం మండలం గ్రామానికి చెందిన మృతుడు ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు బుధవారం రాత్రి గురు పౌర్ణమి సందర్భంగా కారుని బాడుగకు మాట్లాడుకుని తమిళనాడులోని తిరువన్నామలైకి వెళ్లి గిరి ప్రదక్షనలో తిరుగు ప్రయాణంలో నెల్లేపల్లి వద్ద అతివేగంగా నడుపుతూ నిద్ర మత్తులో కునుకు తీసేలోపే రోడ్డుకు అవతల వున్న చెట్టుని ఢీకొని కారు పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో ప్రభాకర్ రెడ్డి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా స్థానికులు గుర్తించి కారులో ఇరుకున్న మిగిలిన ప్రచాణికులను వెలికి తీశారు. అనంతరం సమాచారం అందుకున్న ఎస్ఐ మురుగేషన్ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు ప్రారంభించారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం

శాంతిపురం, జూలై 30 ప్రభాతవార్త



మండలంలోని రేగడదిన్నేపల్లి, కర్లగట్ట పంచాయతీ తంబిగానిపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్యను ఎంపిడిఓ ఎపిఆర్ కుమార్ పరిష్కరించారు. రేగడదిన్నేపల్లిలో బోరు మోటారు సమస్య ఉండడంతో కొత్తది మార్చి నీటి సరఫరాకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే తంబిగానిపల్లిలో సైతం నూతన బోరు మోటార్లు ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్తులు సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య తలెత్తితే పిడిఓలను లేదా తన దృష్టికి తేవాలని కోరారు.

## తాకట్టు బంగారాన్ని ఆలస్యంగా ఇస్తున్నారు

– బైరెడ్డిపల్లి సింగిల్‌విండో తీరు !!

***బైరెడ్డిపల్లి, జూలై 30 ప్రభాతవార్త*** బైరెడ్డిపల్లి ప్రాథమిక సహకార సంఘ ం (పిఎసిఎస్)లో రైతులు తాకట్టు పెట్టిన బంగారాన్ని ఆలస్యంగా అందిస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. పంట రుణాలు, బంగారు రుణాల్లో జాప్యం చోటు చేసుకుంటోందన్నారు. సకాలంలో బంగారు నగలపై రుణాలు అందించడం లేదని ఒకవేళ తాకట్టు పెట్టిన బంగారాన్ని రైతులు విడిపించుకోవాలంటే నెల, రెండు నెలలు ఆలస్యం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. సమయానికి రుణాలు తిరిగి చెల్లించినా బంగారు నగలు ఇవ్వడం లేదని దీనిలోని ఆంతర్యమేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. తద్వారా బ్యాంకుపై నమ్మకం సన్నగిల్లుతోందన్నారు. పిఎసిఎస్‌లో సిఇఒ లేకపోగా ఇన్‌చార్జ్ అధికారి పనిచేస్తున్నారు. సంబంధిత అధికారులు స ్పందించాలని రైతులు కోరుతున్నారు.

## నారా భువనమ్మకు సాదర వీడ్కోలు

కుప్పం, జూలై 30 ప్రభాతవార్త
నాలుగు రోజుల పర్యటన నిమిత్తం కుప్పం విచ్చేసిన సిఎం చం ద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి సాదర వీడ్కోలు లభించింది. గురువారం మధ్యాహ్నం కుప్పం టిటిడి కళ్యాణ మండపంలో కార్యక్రమం అనంతరం నారా భువనమ్మ శివపురంలోని స్వగృహం చేరుకున్నారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 2.10గంటలకు రోడ్డు మార్గంలో బెంగళూరుకు పయనమయ్యారు. కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శా ంతారాం తదితరులు నారా భువనమ్మకు సాదర వీడ్కోలు పలికారు.

## 35,958 ఓటర్లు డిజిటలైజేషన్

యాదమరి, జులై 30 ప్రభాతవార్త:
యాదమరి మండల పరిధిలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా 35,958 మంది ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తయ్యింది. మండల పరిధిలో మొత్తం 40,706 మంది ఓటర్లు వుండగా ఇందులో 35,958 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేయడం పూర్తయ్యిందని తహసిల్దార్ పార్థసారధి వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో 1,504 మంది ఓటర్లు మృతి చెందినట్లు గుర్తించడం జరిగిందని, 1,762 మంది ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్ళి స్థిరపడ్డారని, అలాగే 1,088 మంది ఓటర్లు డబుల్ ఎంట్రీ వుండటంతో వీరిని డిజిటలైజేషన్ చేయలేదన్నారు. అంటే మండల పరిధిలో ప్రస్తుత ఓటర్ల జాబితా ప్రకారం 4,748 ఓటర్లు తగ్గనున్నారన్నారు. శుక్రవారం ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తారని, ఎదైనా అభ్యంతరాలు వుంటే అప్పీలు చేసుకోవాలని తహసిల్దారు కోరారు. అలాగే మండల పరిధిలో ఇది వరకు 51 పోలింగ్ కేంద్రాలు వుంటే ప్రస్తుతం 6 పోలింగ్ కేంద్రాలు పెరిగాయన్నారు. మండల పరిధిలో ప్రస్తుతం మొత్తం 57 పోలింగ్ కేంద్రాలు వుంటాయన్నారు.

## అభివృద్ధి సంక్షేమం దేశం లక్ష్యం

పెనుమూరు, జులై 30 ప్రభాతవార్త:



రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ సారధ్యంలో సిఎం నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంను ప్రగతి పథంలో నడిపిస్తున్నారని మండల దేశం నాయకుడు గొబ్బిళ్ళమిట్ట తులసి నాయుడు అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పాల్యం యానాదికాలనీలో తెలుగుదేశం నాయకులు పర్యటించి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకుడు తులసినాయుడు మాట్లాడుతూ గత రెండేళ్ళుగా కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు. గత వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్రం అధోగతి పాలైందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో సిఎం నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. సిఎం ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

## 300 మంది కలెక్టరేట్ ఉద్యోగులకు వైద్య చికిత్సలు

చిత్తూరుహెల్త్, జూలై 30 ప్రభాతవార్త:



కలెక్టరేట్ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా నిర్వహించిన మాస్టర్ హెల్త్ చెకప్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశమందిరంలో గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు అందరు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసన్, కంటి వైద్య విభాగాల్లో నిపుణులు తమ సేవలను అందించారు. అలాగే మూత్రపరీక్షలు, రక్తంలో చక్కెర స్థాయిలు, కిడ్నీ, లివర్ ఫంక్షన్ టెస్టులు, కొలెస్ట్రాల్ పరీక్షలు నిర్వహించారు. తిరుపతి డాక్టర్ అగర్వాల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి స్క్రీనింగ్ క్యాంపుతో పాటు డాక్టర్ మోహన్స్ ఉచిత డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ చిత్తూరు వారి డాక్టర్లు, సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, తిరుపతి అగర్వాల్ ఆసుపత్రి డాక్టర్ సుమంత్ బృందం, చిత్తూరు మోహన్స్ డయాబెటిస్ సెంటర్ డాక్టర్ చైతన్య, డాక్టర్ మోహన్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు

యాదమరి, జూలై 30 ప్రభాతవార్త:



కొట్టాలం గ్రామ పంచాయతీలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కొట్టాలం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, తహసిల్దారు పార్థసారధి పేర్కొన్నారు. కొట్టాలం గ్రామ పంచాయతీలో మంచినీటి సమస్య ఉత్పన్నం అయ్యిందని తెలిసిన వెంకటే ఎంపిడిఓ పెంచల వీరేంద్రతో కలిసి తహసిల్దారు పార్థసారధి గురువారం గ్రామంలో పర్యటించారు. గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 9 బోర్లు వుండగా ప్రస్తుతం 7 బోర్లు పనిచేస్తున్నాయని, అలాగే భూగర్భ జల మట్టం తగ్గడంతో నాలుగు బోర్ల నుండి ఎక్కువ నీరు రావడం లేదని గుర్తించారు. అలాగే ఒక బోరు కాలిపోవడంతో తక్షణం మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించడానికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ఉన్నత అధికారుల అనుమతి పొందడం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ రామచంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇఇ ఉషా, ఏపిఓ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

## సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



గుడిపాల, జూలై 30 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎస్ఆర్ పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ విద్యపై సార్వత్రిక విద్యా పీఠం ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఓపెన్ స్కూల్ డిసిఓ జయప్రకాష్ మాట్లాడుతూ టెన్త్ పరీక్షలకు హాజరు కాకుండా టెన్త్ చదువుతో సగంలోనే విద్యను నిలువదల చేసిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్షలకు హాజరయ్యే అవకాశం వుంటుందన్నారు. ఈ విధానం ద్వారా విద్యార్థులు టెన్త్, ఇంటర్మీడియేట్ చదువు నభ్యసించవచ్చునన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు హానీబాషా, గణపతులు, ఎస్ఆర్ పేట జడ్పీ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్‌ద్యాములు, కిరణ్‌కుమార్, శారద, హేమాద్రి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

– విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం

పూతలపట్టు, జూలై 30 ప్రభాతవార్త
పూతలపట్టు మండలం పాటూరు గ్రామంలో విద్యుత్ స్తంభం వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకర పరిస్థితిలో ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ లీకేజీ జరుగుతున్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామస్థులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ప్రజలు, చిన్నారులు, పశువులు నిత్యం సంచరిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదం జరిగే వరకు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతు చేయాలని, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్థులు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు మామిడి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

పూతలపట్టు, జూలై 30 ప్రభాతవార్త



మండల పరిధిలో ఉన్న పీ.కొత్తకోట పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో సమావేశం వ్యవసాయ అధికారి మధురవాణి నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున మామిడి తోటల రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖ రాష్ట్ర ఆర్టికల్చర్ రమేష్ ఓఎస్‌డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి తోటల్లో తేమను సంరక్షించేందుకు మల్చింగ్ చేయడం, అవసరమైన సమయంలో నీటిని అందించడం, చెట్ల చుట్టూ కలుపు మొక్కలను తొలగించడం, నేలలో తేమ నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని రైతులకుసూచించారుఅదేవిధంగా, నీటి కొరతను అధిగమించేందుకు రైతులు తమ తోటల్లో వ్యవసాయ నీటి కుంటలు (ఫార్మ్ పాండ్లు) ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఉద్యాన శాఖ పథకం కింద అర్హులైన రైతులకు నీటి కుంటల నిర్మాణానికి గరిష్ఠంగా రూ.90 వేల వరకు రాయితీ అందజేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నీటి వనరులను పెంచుకోవడంతో పాటు ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించుకునే చర్యలు చేపట్టాలని ఉద్యాన శాఖ రైతులకు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో సతీష్ డిహెచ్ఓ లక్ష్మీ ప్రసన్న, హెచ్ ఓ వైఎస్ఆర్సిపి పూతలపట్టు నియోజకవర్గం మేధావుల చైర్మన్ రాజరత్నం రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## శివాలయానికి రూ.2 కోట్లు విడుదల

ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, జూలై 30, ప్రభాతవార్త:



పలమనేరు పట్టణంలోని కాశీవిశ్వేశ్వరుని గుడి జీర్ణోద్ధరణ పనులకు రూ.2 కోట్లు విడుదలయ్యాయి. గురువారం ఈ మేరకు ఎమెల్యే అమరనాథరెడ్డి ప్రకటించారు. ఈ నిధులతో ఆలయగోపురం, గోపురం పైన విగ్రహాలు, కోనేరు పనులు, ముందు భాగంలో ఆర్చి నిర్మాణం, ఆలయ ముఖద్వారం తదితర పనులు పూర్తి చేస్తారు. ఇప్పటికే ఆలయ పునర్మిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. పనులు పూర్తి అయిన తర్వాత మహాకుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ట వంటి ఉంటాయి. నిధులు విడుదల కావడంతో ఆలయ కమిటీ అధ్యక్షుడు మురళీ, డైరెక్టర్లు ఎమ్మెల్యేను కలిసి పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

## జిల్లా స్థాయి చెస్ పోటీలకు పలమనేరు విద్యార్థి

పలమనేరు జూలై 30 ప్రభాతవార్త:
జిల్లా స్థాయి చెస్ పోటీలకు పలమనేరు విద్యార్థి సి.హేమతేజ్ ఎంపికయ్యాడు. పలమనేరులో నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్న హేమతేజ్ చెస్ పోటీల్లో విశేష ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పిఇటి విభాగం విద్యార్థిని అభినందించారు. జిల్లా స్థాయిలోనూ విశేష ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయిలోనూ విజేత కావాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ వార్డు

సూపరిండెంట్ మమతారాణి

పలమనేరు, జూలై 30, ప్రభాతవార్త:



పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ వార్డు ఏర్పాటైంది. గురువారం ఈ మేరకు ఆసుపత్రి సూపరిండెంట్ మమతారాణి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా కోవిడ్ లక్షణాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే దాదాపు 30 మంది కరోనాతో ఆసుపత్రుల్లో చికిత్సలు పొదుతున్నారు. కడపజిల్లాలోనే సుమారు 20 కేసులు నమోదయ్యాయి. ఈ పరిస్థితిలో ప్రభుత్వ ఆదేశాలతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా కోవిడ్ వార్డు ఏర్పాటు చేశారు. ప్రత్యేక వైద్య బృందంతో పాటు ఇందుకు సంబంధించిన మందులు, కిట్ కూడా సిద్దంగా వుంచారు. ఎవరైనా కోవిడ్ లక్షణాలు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సూపరిండెంట్ తెలిపారు. ముందు జాగ్రత్తగా పిల్లల నుండి పెద్దల వరకు మాస్కులు ధరించాలని వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు.

## ఇక మానసిక ఒత్తిళ్ళకూ చికిత్స

డా.నూర్ అహ్మద్

పలమనేరు, జూలై 30, ప్రభాతవార్త:



మానసిక ఒత్తిళ్ళకు కూడా పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇక నుండి చికిత్సలు ఉంటాయని మాన సిక వైద్య నిపుణుడు డా.నూర్‌అహ్మద్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన సూపరిండెంట్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడారు. గుట్కా, తంబాకు. పాన్ పరాగ్ వంటి మత్తుపదార్థాలకు అలవాటు పడ్డ యువత మానసిక సమసనయలతో సతమతమౌతుంటారని తెలిపారు. రాత్రిళ్ళలో నిద్ర పట్టన పిచినచ పిచ్చి ఆలోచనలతో ఒక్కో సారి ఆత్మహత్య చేసుకునేందుకు కూడా సిద్ధమౌతారని వివరించారు. ఈ పరిస్థితిలో ఇంట్లో కుటుంబ సభ్యులు ఈ విషయం గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వస్తే అటువంటి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి జీవితంపై ఆశలు కల్పిస్తామన్నారు. మళ్ళీ మత్తు పదార్థాల జోలికి వెళ్ళకుండా కట్టుదిట్టం చేస్తామని తెలిపారు .ప్రతి గురువారం ఇందుకు సంబంధించిన కౌన్సిలింగ్‌తో పాటు ప్రత్యేక చికిత్సలు ఉంటాయని తెలిపారు.

## ఘనంగా శ్రీవేదవ్యాస మహర్షికి పాదపూజ

కుప్పం, జూలై 30 ప్రభాతవార్త



స్థానిక వన్నియకులక్షత్రియ కళ్యాణ మండపంలో గురుపూర్ణిమను ఘనం గా నిర్వహించారు. ఈసందర్భంగా సమస్త గురువులకు గురువు అయిన శ్రీ వేదవ్యాస మహర్షికి పాదపూజ కార్యక్రమం చేపట్టారు. అనంతరం గురువులను సత్కరించి అన్నదానం జరిపారు. కార్యక్రమంలో ప్రత్యంగిరాదేవి పీఠం గురువు, నియోజకవర్గ కుల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## దండికుప్పంలో చోరీ

శాంతిపురం, జూలై 30 ప్రభాతవార్త



మండలంలోని పంచాయతీ కేం ద్రమైన దండికుప్ప ం అనసూయమ్మ అనే మహిళ ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనసూయమ్మ పెద్ద బొమ్మనపల్లిలోని తన కుమార్తె ఇంటికి వెళ్లిందని గురువారం బంధువులు చోరీ జరిగిన విషయం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా ఇంట్లోని 250గ్రాముల బంగారు నగలు, వెండి, 1.20లక్షల నగదు చోరీ జరిగినట్లు చెప్పారు. సంఘటనా స్థలిని రాళ్లబూదుగూరు పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## వేగంగా అభివృద్ధి పనులు

– అనంతపురం మున్సిపల్ ఆర్డీఎంఎ నాగరాజు

చిత్తూరు, జులై 30 ప్రభాతవార్త:



చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని, అలాగే రోజువారీ పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా చేపట్టి నగరంను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అనంతపురం రీజినల్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ జి.నాగరాజు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జి.నాగరాజు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్‌తో కలిసి మున్సిపల్ విభాగాధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిత్తూరు నగర పరిధిలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనుల పురోగతి, పారిశుధ్య కార్యక్రమాలు, టౌన్ ప్లానింగ్ విభాగం పరిధిలో జరుగుతున్న పనులను సంబంధిత అధికారులతో ఆయన సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంకు ముందు ఆర్డీ జి.నాగరాజు చిత్తూరు నగర పరిధిలో జరుగుతున్న రోడ్ల విస్తరణ అభివృద్ధి పనులను పరిశీలించారు. కట్టమంచి–సాంబయ్య కండ్రిగ రోడ్డు, కొంగారెడ్డిపల్లి, పలమనేరు రోడ్లను పరిశీలించారు. అలాగే డంపింగ్ యార్డులో జరుగుతున్న వ్యర్థాల ప్రాసెసింగ్‌ను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. పూర్తి స్థాయి వ్యర్థాలను ప్రాసస్ చేయడానికి ఇంకా ఎంత సమయం పడుతుంది! ప్రస్తుతం రోజు వారి ఎంత ప్రాసెస్ చేస్తున్నారు! అన్న విషయాలపై అక్కడి సిబ్బందితో ఆరా తీశారు. అలాగే సంతపేటలో వాటర్ సంపు పనులను ఆర్డీ పరిశీలించారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ వాహనల షెడ్డులో అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంను ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్, ఎసిపి నాగేంద్ర, డిఇ శ్రావణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ టిడిపి నేత చిన్ని కుటుంబీకుల్ని పరామర్శించిన భువనమ్మ

కుప్పం, జూలై 30 ప్రభాతవార్త



కుప్పం టౌన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అయిన వీజీ చిన్ని కుటుంబీకులను గురువారం సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పరామర్శించారు. ఈ సందర్భంగా విజి చిన్ని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పి కె యం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, సీఎం పీఏ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ గోపీనాథ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దపల్లి గంగమ్మ ఆలయాన్ని సందర్శించిన భువనమ్మ.

కుప్పం, జూలై 30 ప్రభాతవార్త.



కుప్పం కొత్తపేటలో వెలసిన శ్రీ పెద్దపల్లి గంగమ్మ ఆలయాన్ని గురువారం ఉదయం సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి సందర్శించారు. ఈ సందర్భంగా మహిళలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నారా భువనమ్మ శ్రీ పెద్దపల్లి గంగమ్మను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆర్టిసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పి కె ఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, సీఎం పిఏ శ్రీకాంత్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారామ్, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్, ఏఎంసీ ఛైర్మన్ జిఎం రాజు ,కడ సభ్యుడు రాజ్ కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు సెల్వరాజ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, యూనిట్ ఇన్చార్జ్ అప్పు ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**శ్రీ సాయిబాబా ఆలయంలో నారా భువనమ్మ పూజలు**

స్థానిక హెచ్‌పి రోడ్డులోని శ్రీ సాయిబాబా ఆలయాన్ని భువనేశ్వరి సందర్శించారు ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా విగ్ర హానికి సేజ్ హారతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టిసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పి కే యం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, సీఎం పిఏ శ్రీకాంత్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్,మాజీ సర్పంచ్ గోపీనాథ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## అన్సర్ భాషకు నివాళులు అర్పించిన నారా భువనమ్మ

కుప్పం, జూలై 30 ప్రభాతవార్త



కుప్పం షాదీ మహల్ మాజీ ఛైర్మన్ హాజీ అన్సర్ భాష చిత్రపటానికి నారా భువనేశ్వరి నివాళులు అర్పించారు. గురువారం స్థానిక కొత్తపేటలో ఉన్న అన్సర్ భాష నివాసానికి నారా భువనమ్మ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు కార్యక్రమంలో ఆర్టిసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, సిఎంపిఏ శ్రీకాంత్, షాదీ మహల్ ఛైర్మన్ హాజీ సర్దార్ భాష, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన భువనేశ్వరి

శాంతిపురం, జూలై 30 ప్రభాతవార్త



నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా గురువారం సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. మండలంలోని శివపురం వద్ద ఉన్న తమ స్వగృహంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు .సమస్యల పరిష్కారం కు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమం ఆర్‌టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం , పీకేఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బీఆర్ సురేశ్‌బాబు, సీఎంపీ ఎ శ్రీకాంత్ పాల్గొన్నా రు.

## ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

రామకుప్పం, జూలై 30 ప్రభాతవార్త



మండలంలోని బందార్లపల్లి పంచాయతీ గ్రామాల్లో ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి పేర్కొన్నారు. గురువారం పంచాయతీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇంటింటికి తెలుగుదేశం కరపత్రాలు పంపిణీ చేసి అభివృద్ధి సంక్షేమాలను వివరించాలన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, నేతలు మునిరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, భాస్కర్, సుబ్రహ్మణ్యం, గోవిందప్ప, చంద్రశేఖర్ రెడ్డి, రవి, సుధాకర్ రెడ్డి, ఆనంద గౌడు, రాణమ్మ, సలాం, నరేష్ రెడ్డి, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పంటలపై జంట ఏనుగుల దాడి

రామకుప్పం,జూలై 30 ప్రభాతవార్త



మండలంలోని 89 పెద్దూరు అటవీ గ్రామ సమీపంలో జంట ఏనుగులు పంటలపై దాడి చేశాయి. బుధవారం రాత్రి నారాయణప్ప చెందిన అరటి, బీన్స్ పంటలను తిన్నంత తిని తొక్కి నాశనం చేశాయి. పంటలు చేతికి అంది వచ్చే సమయంలో ఏనుగులు దాడితో అపార నష్టం కలిగిస్తున్నాయని రైతుల పోయారు. అటవీ ప్రాంతాల్లోని పంటలపై నిత్యం ఏనుగుల దాడులతో భయభ్రాంతులకు గురవుతున్నామన్నారు. ఉన్నత అధికారులు చొరవ తీసుకొని ఏనుగుల కట్టడికి శాశ్వత పరిష్కారం చూపాలని రైతుల కోరుతున్నారు.

31 CTR 5:31 CTR 5.qxd 7/30/2026 11:28 PM Page 1



## ఆక్రమణలపై మున్సిపాలిటి కన్నెర్ర: కోర్టు ఆదేశాలతో తొలగింపు

శ్రీకాళహస్తి,జూలై 30 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని పోలీసుస్టేషన్ సముదాయాల ఎదురుగా కొంత కాలంగా వివాదాస్పదంగా మారిన భవనాన్ని మున్సిపల్ అధికారులు తొలగింపు ప్రారంభించారు. పట్టణ ప్రణాళికాధికారి శారద సారధ్యంలో పక్కా భవనాన్ని జేసిబిల సహాయంతో తొలగింపుకు శ్రీకారం చుట్టారు.శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డులో ఆక్రమణలపై గతం పట్టణ ప్రణాళికాధికారి శారద దృష్టి సారించారు.అయితే గతంలో ఇక్కడ పని చేసిన కమిషనర్‌తో కలసి పని చేయలేక ఆర్నెల్ల క్రితం ఆమె సెలవుపై వెళ్ళింది. మళ్ళీ ప్రస్తుతం ఆమె విధుల్లో చేరారు.అయితే కొత్తపేటలో ఓ భవనానికి సంబంధించి పలుమార్లు ఓ న్యాయవాది అత్తింజేరి బాలాజి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. దాంతో ఆయన రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ వేసారు. 2024లో పిటిషన్ నెంబర్ 9859 మేరకు జూలై నెలలో పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసుకు సంబంధించి సమగ్రంగా పరిశీలించిన కోర్టు అక్రమకట్టడాలను ఎందుకు ప్రోత్సహిస్తున్నారంటూ మొట్టికాయలు వేసింది. దాంతో మున్సిపాలిటి అధికారులు స్పందించారు. పోలీసుల సహాకారంతో తొలగింపుకు శ్రీకారం చుట్టారు. ఆక్రమణ దారుడు మున్సిపల్ అధికారులు స్పందించే వరకు ఆక్రమణ దారుడు నాలుగు అంతస్తులు నిర్మించేసారు.అంతేకాక శ్రీకాళహస్తిలో ఇలాంటి ఆమ్రణలు కొల్లలు. మరి వాటి పరిస్థితి ఏమిటో?

## అర్థాంతర పనులతో ఉత్సవాలు సబబుకాదు

బిజెపి అభ్యర్థన

శ్రీకాళహస్తి,జూలై 30 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహి స్తున్న కుమారస్వామి ఆలయ అభివృద్ది జరిగి చూడ టానికి అందంగా తీర్ది దిద్దారు. కానీ కొన్ని పనులు అర్థాంతరంగా ఆపి ఉత్సవాలు నిర్వహించటం కొరతగా ఉందని బిజెపి నాయకుడు గరికపాటి రమేష్ బాబు గురువారం ఆలయ ఇఒ బికె వెంకటేశులు, చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్‌కు వేర్వేరుగా అభ్యర్థనలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం విశాలంగా ఆలయాన్ని విస్తరింపజేయటం అభినందనీయం అని అయితే తూర్పు,పశ్చిమ భాగాల్లో పూత పనులు ఠరెండేళ్ళుగా ఆగాయని దాంతో సాలాహారం పని అసంపూర్తిగా ఆగి ఉందని వారి దృష్టికి తెచ్చారు. ఈ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి పూర్తి చేసి భక్తుల మనోభావాలకు గుర్తింపు ఇవ్వాలని రమేష్‌బాబు కోరాఉ.

## భాగవతంపై అవగాహనకు సప్తాహాలు

శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి

శ్రీకాళహస్తి,జూలై 30 ప్రభాతవార్త



నేడు సమాజంలో పురాణ,ఇతిహాసాలు, భారత,భాగవతాలపై అవగాహన లేక పరదేశ మోజులో యువత కొట్టుమిట్టాడుతుందని శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి సామి అన్నారు. గురువారం ఆయన ముత్యాలమ్మగుడిలోని కళ్యాణ మండపంలో భాగవతంలోని 'పురంజనోపాఖ్యానం' కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలు,ఆచార,వ్యవహారాలు మహోన్నత మైనవని అయితే మన గొప్పతనం మనకు తెలియటం లేదన్నారు. పాశ్చాత్తులు మన సంప్రదాయాలను మన కట్టుబొట్టును ఆరాధిస్తుంటే మన యువత ఏమో పాశ్చాత్య మోజులో కొట్టుమిట్టాడుతున్నారన్నారు.ఈ వాతావరణం మారాలన్నారు. తల్లిదండ్రులు కేవలం సంపాదనే జీవితంగా కాకుండా పిల్లలకు మన గ్రంధాలు అందులో దాగి ఉన్న విజ్ఞానాన్ని తెలపాలన్నారు.మానవుని జీవితానికి దిక్సూచిలైన గ్రంధాలపై అవగాహన కల్పించాలన్నారు. అందుకే శుకబ్రహ్మాశ్రమం ప్రతినెల భాగవత సప్తాహంను నిర్వహిస్తూ అందులోని అంతర్థాన్ని తెలపటానికి కళారత్న ఆవధాని ఆముదాల మురళిని ఎంపిక చేసామన్నారు.ఆయన ప్రతి రోజు సాయంత్రం ఒకటిన్నర గంట పాటు ఏడు రోజుల పాటు పురంజనోపాఖ్యానంలోని అంశాలను అర్థమయ్యేరీతిలో వివరిస్తారన్నారు

## నాసాస్పేస్ సెటిల్మెంట్ పోటీల్లో చైతన్య పాఠశాల ప్రతిభ

శ్రీకాళహస్తి,జూలై 30 ప్రభాతవార్త



అమెరికా నాసా స్పేస్ సెటిల్మెంట్ పోటీల్లో శ్రీకాళహస్తికి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభను చూపి ప్రపంచ మెరిట్ బహుమతి సాధించినట్లు పాఠశాలలో గురువారం సత్కరించారు. ఇటీవల జరిగిన పోటీల్లో 57 పాఠశాలలు పాల్గొనగా జయరామారావువీధిలోని శ్రీ చైతన్య బ్రాంచ్‌కు చెందిన విద్యార్థులు 'డ్రీమ్ ఆఫ్ లీవింగ్ ఇన్‌స్పేస్' ఇంటు రియాలిటి అనే అంశంపై ప్రపంచ వైడ్ మెరిట్ అవార్డును సాధించి పాఠశాల పేరు ప్రతిష్టలతో పాటు శ్రీకాళహస్తి గొప్పతనాన్ని చాటారని అభినందించారు.ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఎజిఎం సురేష్ అవార్డులతో పాటు సత్కరించారు.నాసా నుంచి వచ్చిన షీల్డ్‌లను అందించారు. రాబోవు రోజుల్లో కకూడా నాసా స్పేస్ కాంపిటీషన్‌కు పిల్లలు సిద్దమౌతున్నారని ప్రిన్సిపల్ సుకన్య వివరించారు.ఈ సన్మాన కార్యక్రమాల్లో ప్రిన్సిపల్ సుకన్య, వైస్ ప్రిన్సిపల్ సుధాకర్,డీన్ సురేంద్ర నారా ఇంచార్జి బాలసుబ్రమణ్యం తదితరులుపాల్గొన్నారు.

## అన్నదానానికి చెన్నై భక్తులు రూ.లక్ష విరాళం

శ్రీకాళహస్తి,జూలై 30 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న అన్నపూర్ణ నిత్యాన్నదాన పథకానికి భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్నాటక భక్తులు కూడా విరాళాలు అందిస్తున్నారు .ఈ పథకానికి 80.జి ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు ఉండటంతో భక్తులు ముందుకు వస్తున్నారు. ఈనేపథ్యంలో గురువారం చెన్నైకు చెందిన నాపా రాధాకృష్ణన్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.భక్తితో నిత్యాన్నదాన పథకంలో ప్రసాదంగా భోజనం స్వీకరించారు. తరువాత ఇఒ బికె వెంకటేశును కలసి తాము విరాళం ఇవ్వాలని కోరుతున్నట్లు వివరించారు. రూ.లక్ష చెక్కును ఆయనకు అందించారు. ఆయన రాధాకృష్ణన్ కుటుంబాన్ని దగ్గరుండి స్వామి అమ్మవార్ల దర్శనం అంతరాలయ దర్శనం కల్పించారు. వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమాల్లో ఇఒతో పాటు ఏఇఒ లోకేష్‌బాబు, పర్యవేక్షించారు.

## పెద్దబాలశిక్ష బహూకరణ

శ్రీకాళహస్తి,జూలై 30 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చిన వంగవీటి రుధిర కుమాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పెద్ద బాలశిక్షను బహూకరించారు. గురు వారం వంగవీటి రుధిర, వంగవీటి రాధాకృష్ణ, పుచ్చపల్లి కుటుంబసభ్యు లతో వాయు లింగేశ్వరుని దర్శనానికి వచ్చారు. వీరికి శ్రీకాళహస్తి కాపునాయకుడు అంజూరు శ్రీనివాసులు ఆలయాధికారులతో కలసి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి శ్రీకాళహస్తిలో ప్రసిద్ది చెందిన కలంకారి కళాఖండంతో సత్కరించారు. అలాగే వంగవీటి రాధా కుమార్తె రుధిరకు గురుదక్షిణామూర్తి ఆశీస్సులు ఎల్లవేళల్లో ఉండాలని రుద్రాక్షమాలతో పాటు పెద్దబాలశిక్ష పుస్తకాన్ని అందించారు.అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు సురేష్, కంఠా ఉదయ్‌కుమార్, మున్నారాయల్,అంజూరు యశ్వంత్ పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ . కరీముల్లా నియామకం



*శ్రీకాళహస్తి జూలై 30 ప్రభాత వార్త* కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ఎస్. కరీముల్లాకు పార్టీ సేవలకు గుర్తింపుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ( డి సి సి ) వైస్ ప్రెసిడెంట్ పదవిని అప్పగించారు. గతంలో మైనారిటీ విభాగంలో జిల్లా జనరల్ సెక్రటరీగా సమర్థవంతంగా పనిచేసిన షేక్.కరీముల్లా సేవలను గుర్తించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాలగురవం బాబు ఈ బాధ్యతను అప్పగించడం అభినందనీయమని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా షేక్. కరీముల్లా మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పదవిని ఇచ్చిన జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవిని మరింత బాధ్యతగా భావిస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ ఎదుగుదలే తన లక్ష్యమని, జిల్లా అధ్యక్షుల నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

## రిటైర్మెంట్ జీవితానికి ఆర్థిక రక్షణ కవచం

తిరుపతి విద్య జూలై 30 ప్రభాత వార్త

పదవీ విరమణ అనంతరం ఆర్థికంగా భరోసా కల్పించే లక్ష్యంతో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఐసీఐసీఐ ప్రూ గోల్డ్ పెన్షన్ సేవింగ్స్ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. స్థిరమైన ఆదాయం, మూలధన రక్షణ, అత్యవసర పరిస్థితుల్లో నిధుల లభ్యత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని రూపొందించినట్లు సంస్థ తెలిపింది.జాతీయ జనాభా కమిషన్ అంచనాల ప్రకారం 2036 నాటికి దేశంలో ప్రతి ఏడుగురు భారతీయుల్లో ఒకరు సీనియర్ సిటిజన్‌గా ఉండనున్న నేపథ్యంలో రిటైర్మెంట్ ప్రణాళిక అవసరం మరింత పెరుగుతోందని సంస్థ పేర్కొంది.ఈ సందర్భంగా సంస్థ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ వికాస్ గుప్తా మాట్లాడుతూ, పదవీ విరమణ తర్వాత కూడా ఆర్థిక ఒత్తిడి లేకుండా జీవించేలా ఈ పథకాన్ని రూపొందించామని తెలిపారు. ఇందులో మూలధన రక్షణ, బోనస్ ఆధారిత వృద్ధి, అత్యవసర సమయాల్లో 25 శాతం వరకు నిధుల ఉపసంహరణ, ఉచిత ఆరోగ్య పరీక్షలు, మెచ్యూరిటీ సమయంలో పన్ను రహిత ఉపసంహరణ వంటి ప్రయోజనాలు ఉన్నాయని వెల్లడించారు. పదవీవిరమణఅనంతరం ఆర్థిక స్వేచ్ఛ, మానసిక ప్రశాంతతకు ఈ పథకం తోడ్పడుతుందని పేర్కొన్నారు.

## హాస్టల్ విద్యార్థినీలు షైనింగ్ స్టార్స్‌గా ఎదగాలి: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌లో వసతుల పరిశీలన...





తిరుపతి విద్య జూలై 30 ప్రభాత వార్త

హాస్టళ్లలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీలు చదువులో రాణించి భవిష్యత్తులో షైనింగ్ స్టార్స్‌గా ఎదగాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. విద్యతోనే వ్యక్తి సామాజిక, ఆర్థిక స్థితిగతుల్లో మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. చెన్నారెడ్డి కాలనీలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌ను గురువారం రాత్రి ఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించి వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థినులకు అందుతున్న భోజనం, మౌలిక వసతులపై ఆరా తీశారు. వంటశాలను పరిశీలించి కూరగాయల నాణ్యత, వంటకాల తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం హాస్టల్ గదులు, బాత్‌రూమ్‌లు, ఇతర సదుపాయాలను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు.విద్యార్థినీలకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యేకు, హాస్టల్‌లో గీజర్ సౌకర్యం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, గీజర్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ అధికారి జయచంద్రారెడ్డిని ఆదేశించారు.అనంతరం విద్యార్థినులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేసి, భోజనం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, విద్యార్థినీలు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి పోటీ తత్వంతో ముందుకు సాగాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకుని కుటుంబాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.హాస్టళ్లలో మౌలిక వసతుల అభివృద్ధి, నాణ్యమైన భోజనం, అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. వారమంతా మెనూ ప్రకారం భోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పెరిగిన డైట్ చార్జీలకు అనుగుణంగా త్వరలో విద్యార్థులకు మరింత మెరుగైన ఆహారాన్ని అందించేందుకు చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, ప్రతి విద్యార్థిని తన లక్ష్యాన్ని చేరుకునేలా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారి జయచంద్రారెడ్డి, హాస్టల్ వార్డెన్ జాయిస్ స్వరూప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైలులో రూ.1.5 లక్షల నిషేధిత పొగాకు స్వాధీనం

పుత్తూరురూరల్, జూలై 30 ప్రభాతవార్త:



తిరుపతి జిల్లా పుత్తూరురైల్వే రక్షక దళం(ఆర్‌పీఎఫ్) చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో రూ.1.5 లక్షల విలువైన 499 ప్యాకెట్ల(63.5 కిలోలు) నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు.ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సెబాస్టియన్ పర్య వేక్షణలో జూలై 29న గంజాయి, నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ రవాణాపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరి-తిరుత్తణి మధ్య ప్రయాణిస్తున్న రైలు నెం.16058లో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద భారీ మొత్తంలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు గుర్తించారు. నిందితులను ఒడిశాకు చెందిన చిత్తరంజన్ మహాపాత్ర(42), తమిళనాడుకు చెందిన శరవణన్(53)గా గుర్తించారు. స్వాధీనం చేసుకున్న పొగాకు ఉత్పత్తులపై ఆహార భద్రత శాఖ రూ.25 వేల జరిమానా విధించగా, ఆ మొత్తాన్ని ఆన్‌లైన్‌లో వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

## ఉపాధి పథకం నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విజయపురం, జూలై 30 ప్రభాతవార్త:

వ్యవసాయ పొలాలకు గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి రైతులు వీబీజీ రాంజీ పథకం నిదులను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పంట పొలాలకు వెళ్లే రహదారులు నిర్మించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో రైతులు తమ పంట పొలాలకు సులభంగా వెళ్లేందుకు పంట దిగుబడులను రవాణా చేసుకునేందుకు వీలుగా, ప్రతిష్టాత్మకంగా వీబీజీ రామ్‌జీ పథకంను రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. 2026-27 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 10 వేల కి.మీ మేర గ్రావెల్, సాయిల్ స్టెబిలైజ్ రోడ్లను నిర్మించడానికి కూటమి ప్రభ్తువం నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకుని మీ పొలాలకు గ్రావెల్ రోడ్డు మంజూరు చేయించుకోవాలని కోరారు.

## నిరుపేదల కళ్ళలో ఆనందం చూడటమే కూటమి లక్ష్యం

పొయ్యలో రూ.10.72కోట్లతో అభివృద్ది



తొట్టంబేడు,జూలై 30 ప్రభాతవార్త

నిరుపేదల కళ్ళలో అనందం చూడ టమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పొయ్య పంచాయతీ పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం ప్రభుత్వం, ఇంటింటికి సుధీరన్న అనే కార్యక్రమాల్లో విస్తృ తంగా పర్యటించారు. ఇంటిం టికి వెళ్ళి ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి లబ్దిదారులతో మాట్లాడారు.నాడు వైకాపా హయాంలో స్థానిక నాయకుడు ప్రజల్ని మభ్యపెట్టి పరిపాలించారని రాళ్ళపేరుతో కోట్లు దండుకున్నారని నేడు పారదర్శకతో పరిపాలన సాగుతుందన్నారు.ఏదైనా ప్రజల అభీష్టం మేరకే నిర్ణయాలు ఉంటాయన్నారు. ఐదేళ్ళు పరిపాలించిన వైకాపా నాయకుడు పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు.కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీల అభివృద్ధియే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కేంద్రంతో సంప్రదించి రాష్ట్రంలోని పంచాయతీలకు అత్యధికంగా నిధులు సాధించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. కూటమి వచ్చిన తరువాత పంచాయతీల్లో అభివృద్ధి పరుగులు తీస్తుందనటానికి నేడు ప్రధాన రోడ్ల నుంచి గ్రామాలకు వేసిన రోడ్లే నిదర్శనం అన్నారు.పంచాయతీలు పచ్చగా ఉంటే ప్రజలు ప్రశాంతంగా ఉంటుందన్నారు. నాటి లా నేడు శాంతి భద్రతలకు విఘాతం ఉందా? అని ప్రశ్నించారు.దౌర్జన్యాలకు స్వస్తి చెప్పామన్నారు.ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రజలే ప్రగతికి న్యాయనిర్ణేతలని సుధీర్‌ంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వివిధ పనులకు కేటాయించిన నిధులు,పనులకు సంబంధించి వివరించే కరపత్రాలలను, ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావిళ్ళ ముని రాజనాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మాజీ మండల అధ్యక్షులు గాలి. మురళి నాయుడు, 9 బూతుల ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు, ఉన్నం ప్రసాద్ నాయుడు, కొర్రపాటి వాసు నాయుడు, కమలాకర్, మహిళ అధ్యక్షురాలు రమాదేవి, ఎంపీడీవో పి.సురేంద్రనాథ్, డిప్యూటీ ఎంపీడీవో. గిరిధర్, భార్గవ సత్యం, వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి, వెలుగు సిసి నరసింహులు, గౌరి జోషి తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## హరితోదయంతో పచ్చని భవిష్యత్‌కు శ్రీ చైతన్య విద్యార్థుల అడుగులు

తిరుపతి విద్య జూలై 30 ప్రభాత వార్త




పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించి, పచ్చదనం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని సమాజానికి చేరవేసే లక్ష్యంతో తిరుపతి టీఎస్ఎన్‌పురం లోని శ్రీ చైతన్య పాఠశాలలో గురు వారం హరితోదయ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులు తమ ఇళ్ల నుంచి వివిధ రకాల మొక్కలను తీసుకొచ్చి పాఠశాల ఆవరణలో నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ప్రకృతి మానవాళికి దేవుడు ప్రసాదించిన అపూర్వమైన వరమని, దానిని పరిరక్షించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పులు మానవ మనుగడకు సవాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని పెద్ద చెట్టుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటేనే భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించగలమన్నారు. పచ్చని చెట్లు... ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని ఆచరణలో పెట్టాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల నుంచి నంది సర్కిల్ వరకు పర్యావరణ పరిరక్షణ నినాదాలతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు చెట్ల ప్రాధాన్యతను వివరించారు. నంది సర్కిల్ వద్ద విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ అంశంపై ప్రత్యేక నృత్య ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నారు. వారి ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకర్షించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించింది.కార్యక్రమం విజయవంతం కావడంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం డాక్టర్ సురేష్, ఆర్ఐ సురేష్ అభినందిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు నాటిన ప్రతి మొక్కను సంరక్షిస్తూ పాఠశాల ప్రాంగణాన్ని మరింత పచ్చదనంతో నింపాలని పిలుపునిచ్చారు.

## ఆన్‌లైన్ దరఖాస్తు చేయని పేద విద్యార్థులను ఆదుకోవాలి

మిగిలిన సీట్లతో స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలి,

చేరిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలి



తిరుపతి విద్య జూలై 30 ప్రభాత వార్త

టీటీడీ జూనియర్ కళాశాలల్లో ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోలేక ప్రవేశాలకు దూరమైన పేద విద్యార్థులకు మిగి లిన సీట్ల ద్వారా స్పాట్ అడ్మిషన్లు కల్పించాలని భారతీయ దళిత విద్యార్థి సేన టీటీడీ జేఈవో కు కోరారు. ఈ మేరకు గురువారం పద్మా వతి అతిథి గృహం వద్ద టీటీ డీ జేఈవోను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేసారు.విద్యను అభ్యసించి అర్హత ఉన్నప్పటికీ ఆర్థిక, సాంకేతిక కారణాలతో పలువురు పేద విద్యార్థులు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోలేకపోయారని, దీంతో వారికి అడ్మిషన్లు లభించని పరిస్థితి ఏర్పడిందని భారతీయ దళిత విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కొండా యుగంధర్ మాదిగ వివరించారు. ప్రస్తుతం జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేసి, ఆన్‌లైన్ దరఖాస్తు చేయని అర్హులైన పేద విద్యార్థులకు అవకాశం కల్పించాలని కోరారు. టీటీడీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా వారి ఉన్నత విద్యకు బాటలు వేయవచ్చని అభిప్రాయపడ్డారు.అదేవిధంగా జూనియర్ కళాశాలల్లో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేక మంది విద్యార్థులు హాస్టల్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, పరిమిత సీట్ల కారణంగా పేద విద్యార్థులే ఎక్కువగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి వసతి సౌకర్యం కల్పించేలా టీటీడీ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన జేఈవో సంబంధిత అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు కొండా యుగంధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంవీఎఫ్ నాయకుడు కేవీ కృష్ణ, వీవీఎస్ వినూత వాల్మీకి, ఎన్ఏఎస్‌యూ నాయకుడు శివకుమార్, కేఎం అర్జున్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌వీ ఆర్ట్స్ కళాశాలలో జాతీయ రసాయన శాస్త్ర సదస్సు విజయవంతం

సుస్థిర రసాయన పరిశోధనలపై శాస్త్రవేత్తల మేధోమథనం



తిరుపతి విద్య జూలై 30 ప్రభాత వార్త

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వ ర్యంలోని ఎస్‌వీ ఆర్ట్స్ కళాశాల (అటానమస్), రసాయన శాస్త్ర విభా గం, ఏఎన్ఆర్ఎఫ్ సహకారంతో నిర్వహించిన రెండు రోజుల జాతీయ రసాయన శాస్త్ర సదస్సు గురువారం ఘనంగా ముగిసింది. సస్టైనబుల్ కెమికల్ కాంపౌండ్స్ సింథసిస్ - పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే దిశగా (ఎస్‌సీఎస్ ఆర్ఈ ఐ-2026) అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో దేశ, విదేశాల శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొని సుస్థిర రసాయన పరిశోధనలపై విస్తృతంగా చర్చించారు.ముగింపు సభకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా, సదస్సు కన్వీనర్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. పి.వి. చలపతి సదస్సు నివేదికను సమర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఐటీ ఖరగ్‌పూర్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎ. రాజకుమార్ పర్యావరణహిత రసాయన పరిశోధనలు, సుస్థిర సాంకేతికతల అభివృద్ధి, భవిష్యత్ పరిశోధనల దిశపై వివరించారు.గౌరవ అతిథిగా పాల్గొన్న డీఎస్‌టీ న్యూఢిల్లీ ఆర్‌అండ్‌డీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డివిజన్ సీనియర్ డైరెక్టర్ డా. జి. హరీష్ కుమార్ దేశంలో పరిశోధనలకు లభిస్తున్న మౌలిక వసతులు, నిధులు, ఆవిష్కరణల ప్రాధాన్యతను వివరించారు. యోగి వేమన విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఎల్. సుబ్రహ్మణ్యం శర్మ సుస్థిర ఇంధన రంగంలో ఎలక్ట్రోక్యాటలిసిస్ అవకాశాలు, సవాళ్లపై శాస్త్రీయ ఉపన్యాసం అందించగా, చిలీలోని అటకామా విశ్వవి ద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ జె. హరిబాబు ట్రాన్సిషన్ మెటల్ ఆధారిత ఔషధ సమ్మేళనాల రూపక ల్పన, వైద్యరంగంలో వాటి వినియోగంపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు.సదస్సులో నిర్వహించిన మౌఖిక, పోస్టర్ ప్రజెంటేషన్లలో వివిధ విశ్వవిద్యాలయాల పరిశోధకులు తమ పరిశోధన ఫలితాలను ప్రద ర్శించారు. ఉత్తమ ప్రజెంటేషన్లు చేసిన పరిశోధకులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థుల చురుకైన భాగస్వా మ్యంతో శాస్త్రీయ చర్చలు విజయవంతంగా సాగగా, జాతీయ గీతాలాపనతో రెండు రోజుల సదస్సు ముగిసింది.

## అంతర్జాతీయ చెస్ పోటీల్లో గీతం విద్యార్థిని సత్తా



తిరుపతి విద్య జూలై 30 ప్రభాత వార్త

కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరులో నిర్వహించిన 36వ ఆర్‌సీసీ ఇంటర్నేషనల్ ఫిడే రేటెడ్ బిలో1800 క్లాసికల్ చెస్ కప్ పోటీల్లో తిరుపతిలోని గీతం పాఠశాల ఆరో తరగతి విద్యార్థిని గురువర్షిణి విశేష ప్రతిభ కనబరిచింది. జూలై 24 నుంచి 26 వరకు జరిగిన ఈ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో అండర్-11 బాలికల విభాగంలో క్లాసికల్ చెస్‌లో మూడో స్థానం, రాపిడ్ చెస్‌లో రెండో స్థానం, బ్లిట్జ్ చెస్‌లో రెండో స్థానం సాధించి మూడు ట్రోఫీలను కైవసం చేసుకుంది.విద్యార్థిని సాధించిన ఈ విజయంపై గీతం పాఠశాల కరస్పాండెంట్ డా. తమ్మినేని వెంకటేశ్వర్లు, చైర్‌పర్సన్ శ్రీమతి పాలడుగు విజయ హర్షం వ్యక్తం చేశారు. గురువర్షిణి ప్రతిభను అభినందిస్తూ ఆమె తల్లిదండ్రులను ప్రశంసించారు.పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు గురువర్షిణికి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, రాష్ట్రానికి

